## ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం

# మరింత చేరువ చేయాలి

- ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించాలి
- ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్
- కొత్తగూడెం 1వ టౌన్ సీఐ ఆర్.వెంకటేశ్వర్లుకు ఘన సత్కారం




**శామ్, ఏప్రిల్27(కెరటం ప్రతినిధి)**

పోలీసు వ్యవస్థ ఎంతో పవిత్రమైనది గురుతరమైనదని, ఒకప్పుడు పోలీసు వ్యవస్థ అంటే ప్రజలకు ఎంతో భయంగా ఉండేదని, పెద్దవాడికి తప్ప పేదవాడికి న్యాయం జరగదని ప్రజలలో అభద్రత ఉండేదని కానీ ఈనాడు పోలీసు వ్యవస్థ ప్రజలకు చేరువై ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాల్లో పనిచేస్తున్నందున ప్రజలలో పోలీసులంటే గౌరవం పెరిగిందని, అధికారం.. డబ్బు.. పదవి.. పలుకుబడి ఉన్నవారికి కాకుండా ఏమీ లేని అనామకులకు పేదవారికి న్యాయం జరిగినప్పుడే పోలీసు వృత్తికి నిజమైన సార్ధకత అని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, కవి సినీగీత రచయిత గాయకులు, సమాజసేవకులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. కొత్తగూడెం ఒకటవ టౌన్‌కు నూతన స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆర్ వెంకటేశ్వర్లును భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ నేతృత్వంలో స్వాగతించి శాలువాలతో పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. వారు ఇంకా ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. వారికి స్వీట్లు తినిపించి స్టాఫ్ అందరికీ స్వీట్లను పంచినారు.




ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల మాట్లాడుతూ అనామకులకు, సామాన్యులకు, అభాగ్యులకు, పేదవారికి, అన్యాయానికి గురైన వారికి, అణచి వేయబడ్డ వారికి పోలీసు వ్యవస్థ ద్వారా నిజమైన న్యాయం జరగాలని అప్పుడే పోలీస్ అన్న పదానికి నిజమైన నిర్వచనం అని ఆచార్య డాక్టర్ మద్దెల అభివర్ణించారు. అంతేకాకుండా ఇంతటి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం అమలవుతున్నప్పటికీ ఇంకా కొంతమంది పోలీసు అధికారులు స్టేషన్‌కు వచ్చిన వారిపై జులుం చలాయిస్తున్నారని, బూతు పురాణం చదువుతున్నారని, పెద్దవారికి పీటలు వేస్తూ పేదవారిని, సామాన్యులను గెంటివేస్తున్నారని, అలాంటి వారు ఏదో ఒక రోజున తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని జోష్యం చెప్పారు. ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ఒకటవ టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆర్ వెంకటేశ్వర్లు, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్‌లతో బాటు భారత అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారులు, రిటైర్డ్ సింగరేణి జిఎం అందెల ఆనందరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంతోటి పాల్, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసే బీజేపీలో చేరికలు

- బడుగు బలహీన వర్గాలకు కేంద్రంలో తగిన గుర్తింపు
- బీసీలకు సముచిత స్తానం కల్పించిన ఏకైక పార్టీ బీజేపీ
- బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్
- బీఆర్ఎస్ పార్టీ నుంచి భారీ సంఖ్యలో చేరికలు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆకుల నాగేశ్వరరావు గౌడ్



**శామ్, ఏప్రిల్27(కెరటం ప్రతినిధి)**

మోడీ అభివృద్ధిని చూసే బీజేపీలో చేరికలు జరుగుతున్నాయని, రాబోవు కాలంలో భారీ సంఖ్యలో చేరికలు ఉండబోతున్నాయని, బడుగు బలహీన వర్గాలకు కేంద్రంలో తగిన గుర్తింపు, బీసీలకు సముచిత స్తానం కల్పించిన ఏకైక పార్టీ బీజేపీ అని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ భద్రాది కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ చిన్ని ఆదేశానుసారం బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నుంచి భారీ సంఖ్యలో బీజేపీలో చేరారు. వల్లేపు సాయిరాంతో పాటు కొంచెం భాస్కర్, జెడ్పతి శీను, నరసింహ, లక్ష్మి, శ్రీలత, కొమరమ్మ, సమ్మయ్య, రేణుక, శంకర్, సాయిలుతో బిజెపి పార్టీలో 80 కుటుంబాలు జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా ఆకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలకు, అదేవిధంగా సామాన్యుడికి కూడా మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుంది కాబట్టి వారి దేశ అభివృద్ధికి పాటుపడుతున్న పనిని చూసి ఆకర్షతులై జాయిన్ కావడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు కేంద్రంలో తగిన న్యాయం గుర్తింపు తీసుకువచ్చిన అరుదైన గౌరవం నరేంద్ర మోడీకి దక్కుతుందని, తెలంగాణలో బీసీలను గుర్తించి మోడీ సారథ్యంలో అనేక పథకాలను అందే విధంగా తోడ్పాటు అందజేసిన మోడీకి బీసీలు ఎప్పటికి రుణపడి ఉంటారన్నారు. ఈ రాష్ట్రంలో బిజెపి పార్టీ అంటే బీసీల పార్టీ అని, బీసీలకు అరుదైన గౌరవం దక్కింది ఒక బిజెపిలోనే అని, ఒక రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్‌కి అవకాశం ఇచ్చిన బిజెపి పార్టీకి బీసీలు తమ మద్దతు తెలియజేస్తున్నారని, రాబోయే కాలంలో బీసీల మద్దతుతో తెలంగాణలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఏ పార్టీలో రాష్ట్ర అధ్యక్షులు నియమించిన దాఖలాలు లేవని ఈరోజు బిజెపిలో బీసీలకు అరుదైన గౌరవిస్తూ బీసీలను గుర్తించిన పార్టీ అది బిజెపి మాత్రమే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గంధం నాగేంద్ర ప్రసాద్ గౌడ్ రవి గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు పైడిపాటి రవీందర్, రాయుడు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ ఆధ్వర్యంలో అన్నదానం

**శామ్, ఏప్రిల్27(కెరటం ప్రతినిధి)**

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ జన్మదినోత్సవం సందర్భంగా పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద బీఎస్పీ శ్రేణులు గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బీఎస్పీ నాయకులు సాయి మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజల తరుపున అనేక సమస్యలపై పోరాడుతూ ప్రజాదరణ పొందుతున్నరని,భవిష్యత్తులో ఆయన ఉన్నత పదవీ అధిరోహించి తన సేవలను మరింత విస్తరిస్తారని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సుమారు 1500 మందికి అన్నదానం చేశారు.బీఎస్పీ బలోపేతం కొరకు యెర్రా కామేష్ విశేషంగా కృషి చేస్తున్నారని త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు.ముందుగా పోస్ట్ ఆఫీసు సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి కామేష్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున రావు,గుడివాడ రాజేందర్,చెనిగారపు నిరంజన్ కుమార్,అల్లకొండ శరత్,సందేల సందీప్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు

### రేగా యూత్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

**శామ్, ఏప్రిల్27(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా రోడ్డు పక్కనే జీవనాన్ని సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి రేగా యూత్ ఆధ్వర్యంలో 25 కేజీల రైస్ బ్యాగ్, నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. రేగా యూత్ ఇంచార్జి పోతురాజు రవి మాట్లాడుతూ 22 ఏండ్ల మహా ప్రస్థానంలో నాటి నుంచి నేటి వరకు భారత రాష్ట్ర సమితికి అండగా ఉంటున్న పార్టీ శ్రేణులకు, ప్రజలకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే మన తెలంగాణ రాష్ట్రంలో స్వచ్ఛమైన పాలన సాగుతోందని, కేసీఆర్ అమలు చేస్తున్న ఆదర్శవంతమైన పథకాలను ఇతరత్రా రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయన్నారు. దేశానికి దిక్సూచి కేసీఆర్ మాత్రమేనని, ఈసారి కూడా తెలంగాణ రాష్టానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వమే వస్తుందని, హ్యాట్రిక్ ఖాయమని రేగా యూత్ ఇంచార్జి పోతురాజు రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సందీప్, సునీల్, షారుక్, ఆనంద్ అగర్వాల్, సుమంత్, అలీ, చిట్టీ, సోయల్, తదితరులు పాల్గొన్నారు.

